శ్రీ ర స్తు.

శ్రీ జానకీ శపథము.

హరికథ

విజయనగర వాస్తవ్యులును, మహాకవి గాయకశిరోమణులును,
గానవిద్యా విశారదులును నగు

బ్రహ్మశ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారిచే
రచియింపఁబడినది.

ప్రకటనకర్తలు:
మకూరి సుబ్బారావు అండ్ సన్స్

ప్రొప్రయిటర్సు:
సరస్వతి బుక్కుడిపో, బెజవాడ,
కృష్ణాజిల్లా.

మూడవకూర్పు 1000.

బెజవాడ ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

1939

 [వెల రు 1-0-0.

ప్రకటన

1929 సం॥రం ఆగష్టు 23 తేదీన

బ్రహ్మశ్రీ మదజ్జాడాదిభట్ట నారాయణదాసుగారిచే

రచియింపఁబడిన

హరికథలు.

1 జానకీశపథము. 2 రుక్మిణీకల్యాణము. 3 మార్కండేయచరిత్ర 4 హరిచంద్రోపాఖ్యానము. 5 అంబరీష చరిత్ర. 6 భీష్మచరిత్రము. 7 ప్రహ్లాదచరిత్ర. 8 గజేంద్రమోక్షము. ఈ ఎనిమిది పుస్తకములు సదరు గ్రంథకర్త గారివద్ద పై తారీఖున మేము కాపీరైటుపొంది, కాపీరైటు యాక్టుప్రకారం దస్తావేజు వ్రాయించుకుని రిజిష్టరీచేయించుకున్నాము. ఈపుస్తకములు ఇండియా కాపీరైటుచేతను పరకీయమైన కాపీరైటుచేతను సురక్షితమై యున్నవి. మా ఉత్తర్వులేనిదే యెవ్వరైనను ఇందులో ఒకభాగముగాని సంపూర్ణభాగముగాని ఇందులోని భావములుగాని కీర్తనలుగాని యీపుస్తకములు భాషాంతరీకరించి క్రయమునకు యిచ్చుటకుగాని యెవరికిన్ని హక్కులేదు. యీపుస్తకములను యేమాత్రము కాపీ చేసినయెడలను కాపీరైట్లను నుల్లంఘించినట్లగును. అట్టివారు మేము జరపబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు భాధ్యులగుదురు.

ఇట్లు,

కాపీరైట్లు హక్కుదారులు,

కురుకూరి సుబ్బారావు, అండ్ సన్స్

ప్రొప్రయిటర్సు :

సరస్వతీబుక్కు డిపో, బెజవాడ,

[illegible]

బెజవాడ,
ది 1—2—39

—:o:—

శ్రీ జానకీశపథము

హరికథ.

క॥ శ్రీ సీతారామపదా । బ్జాసీనమనోద్విరేఫ యస్ఖలిత బ్ర
హ్మాసనభాసురయోగా । భ్యాసనిపుణ యాంజనేయ పండితగేయా॥

హుసేనిరాగము - చతురస్రగతి.

ప॥ రణధీరా కపివీరా - రారమముబ్రోవరా వాయుకుమార ॥ర॥

అ॥ గణనాతీత సుగుణాకరా - కామితమందారా సాధువిచార ॥ర॥

మిశ్రము॥ గణించి నిన్ గృతికర్త - గానేతు దురితహర్త
ఫణీంద్రకీర్తి విహార - పారావాగగభీర ॥ర॥

చరణము॥ కారుణ్యామృతపూర - ఘనవార్ధిలంఘనోదార
శ్రీరామార్పితజీవా - సిద్ధైశ్వర్యమహానుభావ॥

మి॥ చారుగానార్ద్రీకృతశిలాతరు - షండ శత్రుభీకరభుజాదండ
నారాయణదాసహృదయతోషా-నవవ్యాకరణ ప్రసిద్ధభాషా ॥ర॥

కలగడా - రూపకతాళము.

ప॥ నీ ధ ప ధా పా రీ - గ ప గ రి రీ సా ॥నీ॥
శ్రీగణనాథార - క్షితబుధయూథా ॥శ్రీ॥

అ॥ నీ స రీ స నీ స నీ ధ - ప ధ గా. ప ధ పా ॥నీ॥
నాగభూషభక్తపోష - నగజాతనయా ॥శ్రీ॥

మిత్రము॥ గా ప ధ నీ సా రీ నీ - సా ని ధ పా నీ ధా పా
బాగుగ నీపాదంబుల్ - బట్టితి విఘ్నేశుండా
సా పా సా ని ధ పా ని ధ - పా గా రీ గ రి పా గ రి ॥సీ॥
యోగీంద్ర స్తుత సద్గుణ - యో గంగాధరబాలక ॥శ్రీ॥

మంజుల - ఖండగతి.

ప॥ సా ని ధ ప మా మ గ రి సా - స రి గ మ ప ధ ని ॥సా॥
అం బకరుణించు త్వరగా నను నో శార ॥దా॥
అ॥ పా మ గ మ పా ధ ని స నీ - రి ని స రి స ని ।
సా ని ధ ప మా గ రి గ సా ॥సరిగరి॥
కంబునిభసుందరగళా యధరవిజిత - బింబ ఘనపాపనిగళా॥ ననునో॥
పా స ని ధ ప మ గ మ ని ధా । ని స ని గ రి స ని ।
సా ప ధ ప మ గ రి గ ధ మా ॥సరిగరి॥
పంకరుహానయన వినుమా మనవి కృతి నక -
లంకముగ దయను గొనుమా ॥ననునో॥

సీ॥ ఏజీవమునకైన హింససేయక యుంటయే ధర్మమను దయా
హృదయులార
యెట్టికష్టములైన నిసుమంతయునీతి దప్పని సత్యవ్రతస్థులార
సకలభోగంబుల సర్వేశ్వరార్పణగాజేయు పరమభాగవతులార
యాత్మకంటె న్మరి యర్థంబు లేదని తలపోయు నిశ్చలాద్వైతులార
ధర్మమును విడువని తలిదండ్రులార
సమ్మతముగనడుచు నన్నదమ్ములార
యల్లరులు సేయబోవని పిల్లలార
వినుడు సత్కథ మీరెల్ల వీనులార॥

శుద్ధసావేరి - చతురస్రగతి.

ప॥ మానసమా నీవు-మరువకే శ్రీహరి।ధ్యానముకలనైన-ధరలోన॥మా॥
అ॥ కానిపనుల ముందు - గా దెంపునం జేసియా।పైని దుఃఖించిన -
-ఫలమేమె వెర్రి ॥మా॥

మి॥ ప్రాణితోల్లింటనే జేయు పాప - పుణ్యముల కనుభవము జూచుకొనవ
మానుమింకనైననీదు దుర్బుద్ధి-మాన్యులబోధవిని తిన్నఁజనుమా॥ మా॥

1. అనృతమువల్కకు-ఘనులకునుల్కకు। వినయమువిడకిమెఁ-విస్తరించు
పెనుదురభిమాన-మునదుష్ట్రిక్కత్యాశనుదలడిల్లకు - దంభమునొల్లకు
పనికిమాలినవ్యసనముల జెందకు - బలుకూరులతో మైత్రిబొందకు
తనివిగొను మనయంబు నారాయణ-దాస వాక్యములవిశ్వసించుమా
॥మా॥

సీ॥ పెద్దలమాటల బెడచెవి బెట్టకు కార్పణ్యమున నహంకారపడకు
మెట్టవేదాంతముపట్టియంతయుమిథ్యయని ధర్మభంగమునగనడవకుము
దేవాలయములందుదీర్ఘసేవలను మాహాత్మ్యంబులేదనిమూర్ఖబోకు
విపరీతబుద్ధివై స్వీయకులాచారముల మాని పరమతములను బోనకు
ప్రాణులం జంప నొల్లకెబ్భంగినైన
మారొనర్చకు మేయుపకారికైన
నొరుల గొప్పకు నుల్కకు మోహృదయమ
సర్వము న్విష్ణుమయమని శాంతిబొందు॥

నాధనామ - చతురస్రగతి.

ప॥ స రి గా మ పా ని స ని ని ధ-ద ప మా గ రీ సా స - గా మా గ రీ
సా ॥స॥

హరిభక్తిలేని బ్రతుకేందుకే - స రి గా మా స సా మా
అ॥ మ పా నీ స నీ ధా ప మ గా రీ స రీ గా - మ నీ ధా - నీ సా
ని ధా పా మ గా రీ ॥స॥

ధరన్నిచభోగంబులలో బొర్లనేలా - దమంబున్నమంబుల
వృథాపుచ్చనేలా ॥హ॥

మి॥ ప ని ధ ప మ గ రి స రి గ మ ప నీ సా - ని గ రి స ని ధ ప మ
గ రి స రి గ మ గా

పరుసదనములను బలుకగనేలా - పరయువతులవలకి పొగలడగునా
మ పా మ నీ ప సా ని రీ ని గా రి - సా ని ధా ప మా గ రి స స ॥స॥
పరాకుబొంది మేలు మంచివారి - పజ్జకీడు సల్పనేలనే ॥హ॥

శ్రీ జానకీ శపథము.

సీ॥ సర్వేశ్వరుడువిలాసమునకై యీసృష్టి సలిపి జీవులకు వృత్తుల విధించి
తనమాయలోముంచి తాసాక్షిమాత్రుడౌచుమిజగన్నాటకసూత్రధారి
యదియెరుంగక జను లభిమానమున నిహకర్మములకు దాము
కర్తలమని

మోహశోకంబుల బొరలుచు సంసారవారినిధిం దరిజేరలేరు
గానపరమేశునాజ్ఞల గడువబోక
దయయు సత్యంబు సుంతయు దప్పిచనక
శాశ్వతానంద పదవికి సాగదలచి
సందియముమాని డెందమా శాంతిబొందు॥

హరి కాంభోజి - చతురస్రగతి.

ప॥ హరిహరిహరిహరిహరియనుమనసా-యన్యచింత నీకేందుకె మనసా॥హ॥

అ॥ దురితమికనైన మానవె మనసా-దూరాలోచన సేయవె మనసా ॥హ॥

మి॥ పరభామలవలసివలపించిమరి-వారిభర్తలకు బరితాపము లిడి
మరణశంకబడి శోకించునిన్ను-మన్నించు దేవుడు దయాబ్ధిగాన ॥హ॥

1. తెలిసి తెలియకుంటచే నీవిట్టు-దిగులుజెందెదవే వెర్రిమనసా
పలుమరికనైన దెల్వి దెచ్చుకొని-పశ్చాత్తాపముబడవే మనసా
చలనంబెప్పుడైన విడువవుగదా-కలనైన న్వోలితి మానవుగదా
నలలితయావనభోగభాగ్యములు-కలకాలము సతములని యెంచకే॥హ॥

సీ॥ తెలియనిసుఖదుఃఖములుబొందికొన్నాళ్ళు పొత్తిళ్ళలోబడిపొరలినావు
తలిదండ్రులకుదప్ప వెలిలోకమెరుగక తప్పటడుంగులదారినావు
కొన్నాళ్ళువిమ్మటంగోతిచేష్టలగల్గి దుడుగుదనంబునదుర్లినావు
అటుపయిగొన్నాళ్ళు లడియాసవలపున గడుమోసకత్తెలందడవినావు.
ఇప్పుడెరిగియు నెరుగక గొప్పకొరకు
వ్యర్థసంసారమున దేవులాడెదీవు
ధరణి నీమీద నేమి కాదలచినావో
చాలునికనైన డెందమా శాంతిబొందు॥

కనకాంగి — త్రిపుట.

ప॥ ప మ ప ధ నీ సా ని ధ ప మా గ రీ సా - స రి గా రి గ మ పమ॥ప॥
హరి భజనస్సేయుదము మిత్రులారా-సరిగా నిపుడు హరి ॥భ॥

అ॥ రి స ని సా రీ గ మా ప ధ పమ - ప ధ ని సా రి స నీ ధ ధ పమా॥ప॥
సుజనులారా తరించుట కిది-సులభమార్గము సుండి తలపక
ప ద ప సా రి స గ మా గ రీ స-నీ స ని రి స ని స ని ద ప మగమ॥ప॥
నిజముగా సకల ఘోరదుఃఖ-నిర్భరమగు భవనమున బొరలక ॥భ॥

1. ప మ గ రీ స రి గా మ పా ధ ప-ధ నీ సా రి ని సా రి గా రీ॥
సకల సంపద లస్థిరంబులు-జగన్నాథుని భక్తి దక్కక
స రి గా మ ప ద నీ స రి స నీ-స ని ధ పా మ గ రి సా మాపమ॥ప॥
ఇకనేల మన కిచ్చకము బూ-టకముదంభులకడ శ్రీహరి ॥భ॥

సీ॥ ధనము కావలసిన దంభములోస్మసము ల్సేవ లిచ్చకములు సేయవలయు
కామసంతృప్తికై కాంతలకున్లొంగి కానిగడ్లల్లను గరువవలయు
స్వకుటంబవృద్ధికై వ్యయముపయాసంబు బడియాత్మ సౌఖ్యంబు వదలవలయు
పేరొందుటకు బెద్దవేషంబులంబెక్కు దేశంబులం దిమ్మదిరుగవలయు
అల దిగంతపురేఖ యట్టులను మదికి
జేరునైతోచి సంతుష్టి దూరమగును
దుఃఖమే మిగిలియుండును దుదకుమనకు
గాన నిహభోగములపయి గాంక్షతగదు.

ఘంటారవము — త్ర్యస్రగతి.

ప॥ స గా గ మ ప నీ స-స ని ధ ప మా గా రీ స ॥స॥
హరిక్ గొలుచుకొండీ-యఘమొదలంజెండీ ॥హ॥

అ॥ రి సా ని ధ ప మ గ మ ప నీ-స నీ ధ ప మ గ రి స సీ ॥స॥
తరించుటకిదెగతిసుడీ-త్వరన్ని జమునైలియుడీ ॥హ॥

1. ప ని ధ ప మ గ రి స రి నీ-స గ మ ప ధ ప మ గ రి సా।
సకల జగమిది కలపో-లిక మృషయని తలచుడీ।

ప స ని సా రి ని స గా మ ప మ నీ-స ని ధ ప మ గా రీ స రి ని॥స॥
ప్రకృతికంతటికిగారణము ని-త్యనిరుపమ తేజోమయుని ॥హ॥

2. గా మ ప మ గ పా మ గ రి స-నీ ధ ప మ ప ని ధా పా।
ఎందుకు వెయినిష్ఠలను మ-రెందుకు జపతపంబుల్
మా ప ని స ని గా రి స రి ని-సా ని ధ ప మ గా రి స ని ॥స॥
సందియమునుమాని సరిగ-సత్యమెపుడు వాకొనుడు ॥హ॥

సీ॥ సకలపండితులచే సన్నుతిబొంద సత్యంబుకంటెమరి సాధనములేదు
విధికృతంబులగు దుర్వ్యథలుతప్పింప సత్యంబుకన్నన్వేరు దారిలేదు
పాపాత్ములుచేయు బాధలనడగింప సత్యంబునకుమించు శరణలేదు
ఘోరునసంసార ఘోరరోగముమాన్ప సత్యంబుదక్క నౌషధములేదు
దుష్టసంపర్కమున దురదృష్టమునను
గల్లనిందెనుబొంది యిక్కట్లువడియు
సత్యవంతులు తుదకు బ్రశస్తకీర్తి
జరుగుదురు గర్భవతియగు జానకివలె.

సామవరాళి—రూపకము.

ప॥ స రి మ ప దా నీ సా - స ని ద ప మా గా రీ సా ॥స॥
అకట కటాకష్టం-బధికము సత్యాత్ములకే ॥య॥

అ॥ రి మ రి ప మ ద నీ రి నీ-స ని స ధ ని ప దా మ గా రి ॥స॥
ఒకటయే డయినన్సుఖం-బొదవెనె సీతారాములు॥ క॥

మి॥ ద పా మ గ రి సా రి మా - ప దా ని స రి గా రీ మ ప।
ఇకేమనెద బెండ్లియా-డుకొన్న మొదలాదంపతు
మ ధా ని సా రి గ రి సా ని - స దా నీ ప దా మ గా రి ॥స॥
లకబ్బు దుర్జనుల బాధ-లకున్మేరలేదుచూడ ॥అ॥

సీ॥ పరిణయంబైనట్టి మరునాడె జానకి రామునితోడ నరణ్యమునకు
మామపంపునబోయి మగడు చెంగట లేనితరి దశకంఠుచేతను జెరబడి
పదినెలలటుతన పతిజాడ దెలియక పిదపబుణ్యంబున విభునిగలిసి
తనదుపాతివ్రత్యమున కగ్నిసాక్షిగానధిపుతోడ నయోధ్యకరిగియచట

హాయిగా గొన్నియేండ్లు పట్టాభిషిక్తు
డయిన పెనిమిటితోనుండి యంతవట్టి
నిందబడి యాసతీమణి నిండుచూలు
సమయమునబొందె దిరిగి గష్టంబులకట.

వనస్పతి—ఖండగతి

ప॥ దా ని సా ప ని ద ప మ-గా రీ స ని ధ ని స ని । దా
జానకీశపథము స-దానందశుభపథము ॥జా॥

అ॥ రీ గ మా ప ద నీ ధ-ప మ గా రి సా ని ధ ని । దా
మానవంతులకెల్ల-మహిలో నిదర్శనము ॥జా॥

చ॥ గా మా ప ధా ని ధా-గ రి సా నీ దా మా ।
జ్ఞానప్రదంబు స-జ్జన సమ్మోదంబు
గా ని ద ని స ని రి స ని-స గ రీ స ని ద ని ద ప । దా
గాన వినుడుచరితము-కరుణారసభరితము ॥జా॥

సీ॥ వైదేహితోగూడి పట్టాభిషిక్తుడై రాజితకీర్తి శ్రీరామమూర్తి
శిష్టరక్షణమునుదుష్టశిక్షణమును సేయుచయోధ్య లోహాయిమీర
నేలుచుమహికెల్ల గృతయుగధర్మంబు జరుపుచునొకరేయిశయ్యమీద
శతకోటిమన్మథసౌందర్యమూర్తియై పట్టుపెక్కెమునానిపవ్వళించి

పక్కలోపలబూర్ణగర్భంబుతోడ
దోడరికూర్చున్న యిల్లాలికడుపు చేత
ప్రేమగా దడుముచు ముద్దుబెట్టుకొనుచు
మందహాసంబునంబల్కె మంతనమున.

నాగానందిని—చతురస్రజాతి-త్రిపుట.

ప॥ ప మ ధా ని స ని రి ని స ని దా ప దా - పా మా గ మ గ రి గా
మ ప మ గ రి స ॥ప॥

పరమాత్మునికృపవలనహాయిగా-ప్రాణేశ్వరి మనముంటిమిదివరకు॥ప॥

అ॥ ని రి ని స నీ దా పా మ గ రి స నీ - స రి గమ ప దా ని స ని
ధా ప మ గ మ ॥ప॥

బిరబిరసత్సంతానము గనుమా-పితృఋణముదీరమనవంశమలర ॥ప॥

చ॥రి గ మా ప దా నిసా నీ స రి గా-మ గ రి గారిగామాపదానీ॥ప॥

పరిమార్చినాడదుష్టాసురులన్-ధరణియెల్లనిష్కంటకంబయ్యె

ద ని స నీ దా ప మా గ రీ గ మ ప - దా ప మ గ రి పా మ గా
మ రీ గ మ ॥ప॥

తరుణినీకోర్కెనిండుగర్భిణివి-దాచకచెప్పుమెద్దియైననిచ్చెద ॥ప॥

గీ॥ అనినవిని ప్రాణనాథునియాస్యకమల। మందుజానకి భృంగమరాళిఁబరపి
వినయమున్సంతసంబును జనువుమీర । ముత్తెముల్గెంపు లొల్క
నిట్లొత్తిపల్కె.

ఝంకారధ్వని—రూపకము.

ప॥ సా రి గా మా గ రీ స - నీ స రీ గ మా ప మ గ రి ॥సా
ఏమినాపుణ్యమిట్టు-లీవుకోరుకొమ్మనియెద ॥యే॥

అ॥ సా ని ధా ప మా గ రీ గ-పా మ గా రి సా ని సా రి ॥సా
సామినీకటాక్షమున్న-జాలదాయికేకోరంత ॥యే

చ॥ నీ స రి నీ సా రీ గ రి-దా ప మ ధా ధా ప మా॥
వేమరునీపాదంబులె-నామదికిందోచనీ॥

గా రి గ మా పా మా గ రి-స నీ ధ పా మా గ రి నీ ॥సా
కామితమందారాత్రిజ-గదేకవీరాభళిరా ॥యే

1. నీ స నీ రి గా మ గా రి - పా మ గా మ గ రి గ ధా ॥ప॥
ఐననామనోహరుండ -- యంతముద్దుజరిపె దేని
నీ ద ని ప ద ని స రీ గ రి - సా ని ధా ప మా గా రి స
కాననమున మునిభార్యల - గాంచు వేడ్కజెల్లించుము
నీ సా రీ గ మ ప మ గ రి - నీ ద పా మ గా మ గ రీ
సేనప్పుణ్యసతులకడ - నెమ్మితోడసత్కథల
సా ని స రీ ని సా రి గ రి - మా గ రి గా పా మా గ రి ॥సా॥
వీనులవిందు సేసికొని - వేగమె నిర్దశించెద ॥నే॥

గీ॥ అనిన నంగీకరించిన యధిపుచెంత। గొంతవడికి నిద్రించె నకోమలాంగి
పిదపశ్రీరాముడుంబూర్వవిధిబురంబు। తెరవులందలి జనులశోధింపనేగె॥

ఉ॥ వాయుతనూజసంతత నివారిత దుష్టసమాజసర్వస
ద్దాయకముఖ్యరామ పదకంజనిరంతర బద్ధసఖ్య సు
శ్రీయుత కామరూప రవిశిక్షిత వేదకలాప ఘోరలం
కాయతనాగ్ని సాయక సమాశ్రితసంచయ సౌఖ్యదాయకా॥

పంచచామరము॥ సముద్రలంఘన ప్రతాపశాలి గాయకోత్తమా
విమత్తలంకిణీ లతాలవిత్ర సాధుసత్తమా
సమస్తవేదశాస్త్ర సంవిశారదాశ్రితావనా
సమీరపుత్ర రామనామసార నిత్యజీవనా॥

వ॥ అవధరింపు మొకభటుండుమాత్రము వెంబడింప, దుష్టశిక్షణశిష్టరక్షణదక్షుండగు శ్రీరామచంద్రుండు-మారువేషముతో భూలోకమునకై స్వర్గమువిడుచునట్లు క్రమక్రమముగా సౌధాంతరములనుండి క్రిందికిదిగి నిశీథసమయంబున గోట కావలివారల జాగరూకతంబరిశీలించి - సింహద్వారంబువెడలి-యగడ్త వంతెనందాటి- నానావిధ ఫలవృక్షంబుల వరుసలకు నడుమనున్న ని వెడల్పు తిన్న నిరాజవీథియందు జీమకైననొప్పికలుగని యంత మెల్లగ గడియకొక యడుగువేయుచు గొద్దివస్తువునైనగొప్పగ గణించుచు తమచిరుతచూపుల సహజౌదార్యగాంభీర్య శాంతభావంబులొప్ప

రమింటిమబ్బుల వెడద చెవులం జెదరజిమ్ముచు దమహృదయనిర్మలత్వముం
దెలుపు దంతకాంతులుదిక్కుల వెన్నెలలుగాయ-నల్లపూసనై నశోధించి
నిమిషోపాయంబునం బట్టజాలుతుండాగ్రంబున నేలదుడుచునట్లు పూత్క-
రించుచు- దెసలదరఘీంకరించుచు-నెట్టికష్టంబులైన సహించి యల్పులకు
లొంగియైన లోకోపకారంబుగా నడచుటయే జన్మకుసార్థక మనునట్లు
మావంతులవశంబున మేనులంబట్టు కత్తళంబులనలంకరింపబడి - యొంద్దై
నం దమయౌన్నత్య బలపుష్టులకుసాటిలేదని యిరుప్రక్కలం జయఘంట
లుమ్రోయ- నూగుచుం బిల్ల కొండలవలె నడతెంచు నేనుంగు లవ్వెనక-
శాయమాన్పలకిముందుబొంగులవలె నిడుదవంక మెడలెత్తి కురూపిత్రిప్పి
కొనుట మొండన్నట్లు మొండిచెవులతోడ్డి చిన్నకోలతలలనాడించుచు-దమ
యందమే జంతువులకైన లేదని నిరసించు దీరునవ్రేలాడు పెదవుల నాక
సంబుచప్పరించుచు - నెట్టిబరువుతోనైన నామడలడుంగులుగ నడువగల
మనుగర్వంబునందూగివచ్చు బేగిరావు-లాపిదప వింతచార్జామాలతోర
బ్బరుబంతులవలెద్రుళ్ళుచు నబ్బురపునడలను డాంబాజీలు సేయుతురుపుగు
ర్రంబు-లాపిమ్మట నొకచో మహాతాబు- లొక్కెడజిచ్చుబుడ్లొ-కట దా
రాజువ్వా-లొక్కప్రక్క యీతచెట్లొక్కతావున నెగురు కాగితపుబుట్ట
లొకచెంత వెన్నముద్ద లొకవైపున నాట్లొకమూల జకర్రంబులు మొద
లగు పలురకంబుల బాణసంచా-లాతరువాత పటా-చెడీదమ్ఖుసరత్తుదొట్టి
గరిడీ సాము-లాపయి రమ్డోలు వీరణము, తాషా- టకోరా-సన్నాయి-
తూతూబాకా మొదలగు పెక్కురకంబుల బాజాబజంత్రీవాద్యము-లాపై
నిత్యకన్యాత్వము-నిర్మలదృష్టియు-సంతత పరమేశ్వరసేవయు వాసికెక్క
సారంగి తపలా దొట్టిమధురధ్వనుల సహాయంబున భక్తిరసముట్టిపడ జగ
దాహ్లాదకరంబుగ బాడియాడు దేవదాసీమణు లవ్వాలవింజామరలువీచుచు
గర్పూరపుదివిటీలుపట్టుచు-వేదమంత్రంబులు చదువుచు బవిత్రవస్త్రంబుల
నొప్పుబ్రాహ్మణోత్తములు మోయు బంగరుటందలంబున వేంచేసియున్న
గౌరీశంకరవిగ్రహంబులదివ్య వివాహమహోత్సవంబునకుబూర్ణ కలశంబు
లంబట్టి రాజహంసలగతివచ్చు పతివ్రతామణులు-చిట్టచివరకు దేవకార్య
పరులగు పురమందలి పిన్న పెద్దలంతయునూరేగుసంబరముగావించు వేడ్క-

కద్భుతానందములొంది- ఖండియు నెల్లవీధులు సందులు మూలలు తిరిగి యందందనూరికాపులయష్రిమ త్తతకు సంతసించియాతటంజెడుబుగ్గిదిబ్బలు ముంటికంపలమోపులుపలురంగులతడిపొడిబట్టలమేటులు-బూడిదెపెంటలంబొర్లుచు-దాంపత్యవైభవంబున నొండొరులందన్నుకొనికాట్లాడుచు నారోహణావరోహణానుసారంబుగ విలంబదుృతకాలంబుల నసకలశ్రోతృహాస్యజనకంబుగ గూయుగాడిదెలుగలచాకలిపేటలోబోవునప్పుడొకచాకవాడు తనభార్యతో వక్ష్యమాణంబుగ జగడమాడజొచ్చె॥

బలహంస — చతురశ్రగతి.

ప॥ ధా సా రీ మా ప ధా సా, నీ ధ మా। పా ని ధ సా ని ధ నీ ధ ప మ
రి మ గ సా ॥ధా॥
ఓసీయోమాయలాడిచాలునీ-వేసము మోసము-వెల్లడిగదెలిసెనే
॥యో॥

అ॥ ధా స రి మ రీ మ గా సా-నీ ధా ప మా ప ధ స। రీ మ పా మా
ప నీ ధ-పా మ రి మ గా స నీ ॥ధా
నా సెలవు లేక నీక-న్న యింటి కేగితివి । నాకునీమీాదనింక-నమ్మకము లేదు
పో॥యో॥

1. ప న్ని ధ మా ప ధ సా ని-ధా ప మా రి మా గ సా రి। స న్ని
ధా స రి మ గా స-రీ మ పా ని ధా ప ధా మ ॥దా॥
బల్లలపండుగకీత-కల్లుద్రాగినిన్ను కోర । వల్లగాదనుచునీదు-చెల్లియింట
దాగలేద ॥యో॥

సీ॥ అనుచుగోపింప వాకిటకాలినీడ్చి
పొమ్మనినవానితోడ రాముండునూరి
కాపువలె నడ్డపడియోరిపాపమగును
వదలకుము భార్య ననవాడు పలికెనిట్లు.

మేఘరంజి - త్ర్యశ్రగతి

ప॥ సా రి గ మ ని స రి ని సా రి-గా మ ని స రి నీ మ నీ ॥సా॥
మంచితగవరివలెనీవు-మధ్యబడితి వేమయా ॥మ॥

అ॥ సా ని మ గ రి గ రి స నీ స-రి గ మ నీ స నీ మ గా రి ॥సా॥
ఉంచుకొనుటతగునెదీని-యొరు:లయింటజేరు:దాని ॥మ॥

మి॥ నీ స రి గా మ నీ మా గ-రీ స రీ ని సా రి గ మా గా మ నీ
స రీ ని సా రి-సా ని మా గ రీ స రి నీ ॥సా॥
ఎంచగరావణుండొద్ద-నుంచుకొన్నసీతనుబి। ల్పించినిందెమోసియేలు -
వెర్రిరామబంటువాహహో ॥మ॥

1. సా రి గా రి గా మ గా రి-సా రి స నీ మా గ మ ని రి
దుడ్డుగల్లుగొప్ప వారి-దోసములెక్కింప కెవరు
గా మ నీ మ నీ స రీ ని-స ని మా గ రి గారి సా ని
గుడ్డలేనిపేదవారి-కులమెంచగ పెద్దలంత
సా రి గ మ గ మా ని సా రి-గా మ నీ స రి గ మా గ। మా ని
స నీ స రి గ.మా ని- సా ని మ గా రీ గ స రీ॥ సా
అడ్డపడకుమాటబొందినట్టియాలిపొందికేల।సడ్డగపౌరుషములేని- సంప
దనా తేడ్డునకా ॥మం॥

గీ॥ పంతమున దొడలపై నిడి వాడుదొంగి
లించికూటమిగోరి పెక్కేడులింట
నుంచుకొను నాలి మళ్ళి రప్పించిరాము
డౌరయిట్లాడువారల న్మీరబెట్టె.

క॥ అనవినిసిగ్గువడిగిరు
కుకననారాముండు కోటకున్మళ్ళిభరిం
పనలవిగాని జనులనిం
దనుగూరిచిలోననిట్లుతల్లడమందెన్. . .

రాగవర్ధని - రూపకము.

ప॥ సా ని ధా ని దా ప మ గా - రీ స నీ ధ ని స రీ స ని ॥సా॥

ఏమిసేతుదైవమనే - నిట్టినిందెకెటుసైచెద॥ నే॥

అ॥ గా మ ధా ప ధా మ పా - ధా ని సా ని ధా ని రీ॥ సా॥

భూమిజాతయగ్ని సం - పూతయయ్యుమచ్చపో॥ దే॥

చి॥ రీ స ని ధ ని స ని ధ ని ధ మ - పా ధ ని సా ని రీ సా ని

నీమముగల రఘుకులమున - నేనపకీర్తిపాలైతి

రీ గ మ పా ధా ప మా గ - రీ స ని ధా ని స ని ధ నీ ॥సా॥

పామరులుంగూడనన్ను - బల్చనజేసిరియకటా॥ యే॥

1. సా రీ స ని రి స ని ధ ని ధ - ప మ గా మ ప ధ ని స ని ధ ని

ప్రాణేశ్వరినెడయనగున - యపవాదముబడయదగున

సా రీ గ మ ద ప మ గా మ - నీ ద ని సా ని ధ ని రీ

నేనెందుకు బ్రతికినాడ - నిందితకర్ముడనయో

సా రీ గా మా పా ధ ప - మా ప ధ నీ సా ని ధ నీ

భూనాథుండేగహీనత - భోగములాసించినచో

రీసనిధనిసనిధపామా - గామాపధనీసనిరీ॥ సా॥

పూనియతనిప్రజలుధర్మ - ముందప్పటసంశయమా ॥యే॥

సీ. అగ్నిచెదంబట్టునట్లయోనిజసీత వట్టినిందంబడవలసెనిట్ల

పరగృహమందుండి మరిభర్తలంజేరి స్త్రీలుజానకిసాటిచెప్పుదురింక

భార్యపై వలపున బౌరుషమున్విడనాడితినను మాటనేడువింటి

నకలంకసూర్యాన్వయమ్మున బుట్టిననాకునిందితస్నేహంబు నెరపరాదు

ప్రాణపదమైన భార్యను బాయగలన
యిలను ఘోరాపకీర్తి సహింపగలన
కటకటా ముందునూయి వెన్కకునుగోయి
యెద్దియుం దోచకుండె నేనేమి సేతు॥

క॥ ఈనిందకోర్చి నన్నా । జానుమతో ధర్మయన్న ట్లపకీర్తిన్
మానుకొనరు ప్రజ గానన్ । బ్రాణేశ్వరి నెడసి కష్టమైనసహింతున్.

గీ. తానుకష్టంబుపడియైన ధర్మపథము
వలదుతప్పింప బ్రజకు భూభర్తగాన
నిందబోగొట్టుకొనుటకై నిశ్చయముగ
భూమిజయునేను విడబడి పోగలవలయు.

ధవళాంబరి - జంపెతాళము.

ప. ప మ గ మా పా ధ ని స - రీ స రి ని ధా ప మా ప॥
అరయమా రాచబ్రతు - కందరికివెల్లమే॥ య॥

అ॥ ప ధ నీ ధ పా మా గ - రి స నీ స రి గ దా మ॥ ప॥
యిరు పేద యే మేలు - పృథివీవిభునికన్న ॥న॥

మి॥ స ని ధ ప మా గా రిస - ని స రీ గ మ పా ధ ని
ఇరువురకుందొల్లిటి - యెడబాటను గాయము
స రి గ మా నిధ ప మ గ - దా మ గా రి గ మా॥ ప॥
పరగమానియునిపుడు - పచ్చిజూపినయో॥ య॥

చ. బలిమిని రావణుండు తనుబట్టి గృహంబుననుంచుకొన్న య
వ్వేల బెను మంటలో దుమికి పావనతం గనుపర్చి వచ్చు నా

నెలతకు దప్పులేదు కలనిందెను దెల్పినచాకికెగ్గులే
దొలరియుజావకేబ్రితికి యుండుటనాదగు నేరమారయన్.

గీ. పఙ్క్తిముఖుచేత మున్నాపబడినసీత
చిచ్చుమెప్పించి తిరిగి నన్ జెందునట్లు
ఇపుడు లోకాపవాదము నెడసితన్ను
బౌరులందరుమెచ్చిన్ జేరుకాంత.

క. అనికృతనిశ్చయుడై ల
క్ష్మణునిం బిలిపించి వేగుజామునలజ్జా
వనతముఖుండై రాముం
డనిమెనొకంతటికి ధైర్యమూనుచు నిటులన్.

నీతిమతి - త్రిపుటతాళము.

ప॥ సా రి గా రి స నీ స రి గా రి-పా మ దాం-పా మ పా మ గా రి నీ ॥సా॥
వింటివా యనుజామనకెంత - వింతఘోరాపవాదవచ్చెనో ॥విం॥

అ॥ ధా ని సా ని ధ ప మ ప ధా ప మ - గా రి గా మ ప మా గ రి
గ రి స నీ ॥సా॥
కొంటెరావణుడటులదా జెగ-గొన్నసీతనుదెచ్చితినటయహా॥ విం॥

మి॥ ధా ప మ పా ధా ని సా నీ ద - నీ స రీ గ రి గ మ ప మ ధా ప
ఒంటిగసీరేయినే రాచ-బంటుభంగిబురమునజరింప
ధా ని స ని ధ పా మ గా మ ధా - నీ ధా ప మ గ రి స ని స
గారిసరిని ॥సా॥
తుంటరియొకచాకివాడునా-తోబౌరులిటులనుకొనుచుందురనియె॥విం॥

1. సా ని సా రి నీ సా ని ధా పా మ ప మ ధా ని స రీ ని సా రీ
ఎన్నడైనలోకాపవాదం - బెరుగబోవనిసూర్యవంశం
సా ని ధ ప మ ప మ గా రి గ రి - సా ని సా రీ గా రి స రి ని
చిన్నిదినములకునావలన - నిట్టినిందాం బొందవలసె

రీ గ రి సా రి నీ స నీ ధ ప - మాఁ పా మ పా దా ని స ని రి ని
ఎన్నగలోకమెల్ల నిండిన - యీనిందపోగొట్టుకొనుటకు
సా ని ధ పా మ గ రి స ని స రీ - సా రి గ మా పా దా నీ స రి నీ
దెన్నికసీతనువిడుచుటయే - తెల్లముగాగర్తవ్యంబకటా॥ వి౦॥

సీ. నిన్ననన్నుంగోరుకొన్నదిజానకి మౌనికాంతలజూడగాననమున
కరుగవేడుకపుట్టెనంపించుమనినేను సంగీకరించితినట్లుసేయ
గావునదక్షణంబీవుమారాడక పదిలముతోడ నీవదినెనడవి
కిప్పుడుగొంపోయి బుపిపల్లెచెంగట విడువుమరియునప్పుడతితోడ

రావణాసురుచేత జెరంగొనఁబడి
నావనుచు నిన్ను జనులు నిందనుపలుపగ
నాథుడోర్వక నిన్విడనాడెననుచు
దెల్ల మొనరించి వేగమెమళ్ళిరమ్ము.

గీ. అనుచుసర్వజ్ఞు డౌతనయుగ్రజుండు
సేయునాజ్ఞకు దలయూచి చిత్తమనుచు
ధరణిజాతనుగాంచి యాదలనువంచి
దుఃఖము నడంచి యిట్లాపెతోడననియె.

సుచరిత్రి - చతురస్రగతి.

ప॥ ధా ప మ గ మా పా ద ని ధా ని స - రీ స నీ స రి స ని - స ని
స రీ స రి నీ॥ ధా॥
అమ్మావినుమాయన్ననుగోరిన-యట్లునిన్నడవికి-ననుపవచ్చితినో॥య॥
అ॥ గా మ ప మా ప ద-ని స ని రీ స రీ-సా ని ధ పా ద మా-పా మా
గ మ నీ॥ ధా॥
సమ్మతిగామునిసతులతోడనీ-విమ్మగగొంతకా-లమ్ముండుదువురా॥య॥
ఖ॥ సా రి గ మ ప మ ప ద నీ స రీ స ని - స ని ధా ప మా ప గా
మా గా రి స ॥
సమ్మోదముగసవతిలేనిరాణివి-జగదేకవీరుడౌ శ్రీరాముని॥

రీ గ మ ప మా ప ధా ని స రీ సీ-స ని రీ స ని ధ ప మ గ మ ప
ధా మ గ॥ దా॥

కిన్మహీనయోనిజాతవసి కే-యెడనైనగౌరతగలదె-సతీమణి॥ య॥

ద్విపద॥ అనవినిజానకి యప్పుడులక్ష్మణుని।
క్షణముండుమనివేగ స్నానంబు సేసి।

2. వెలియుమపుంగట్టి వేర్లిన్నగవేసి।
పాలుపుగగుంకుమబొట్టును బెట్టి।

3 గౌరికి పూజలు గావించిమరది।
త్రో రథమెక్కి సంతోసంబుమీర॥

వ॥ అంతనాయరదంబు వాయువేగంబునంబోవుచు నెడనెడనానా విధ పక్షికూజితంబులంజెలంగి పూవుపిందెవోరపండుకాయల నొప్పారిమ జనహృదయంబుపోల్కిదమోభూతంబై లోపుదెలియరాని పెందోటలును జుట్టునకుంబిల్లవరుసబోలి చుట్టువెలుంగుబలియు పేరాముదపుచెట్లకు నడుమదొలుతదలవంచి కష్టపడినంగాని సులభజీవనముదొరకదాపై నౌన్నత్యంబుజూప వచ్చునన్నట్లు సంసారులపోల్కి వంగిలేచుచు సుఖదుఃఖంబులంగిరిడునేతంబులు దమగుర్తుదెల్ప సాధుజెందంబులవలె నిగూఢంబులయ్యు బరోపకారంబుగ బరిణమించు నూతులదాపున బలుతెన్నులనిరుదట్ల బలురకంబుల కూరపాదులంబెంచుచుం బారుకాలువనీళ్ళం బెరుగుచు వరుసలుగట్టి తమతీయని పసిడిమేనులన్ వెల్లయాకుటుపుపులం జుట్టుకొని ముత్తైదులవలె బైకిపచ్చనికొనలు మాత్రమగుపరచు చెఱకుపెరళ్ళును—వేసంగిపైరులకై మిగిలిననీటిగూడలందోడు పొలముకాపులదిట్టుచు బురదనత్తుకొను చేపల నీసడించిపిల్లలు పెరుగుమునలిచెరువు గర్భంబుల మొండియూరుదుబ్బుల కెగబ్రాకనత్త యొండ్రికాయల బొడుచుకొని తినుగుడ్డికొంగల నెద్దుచాటుననుండి పడమోదు వేటకాని కూళతనంబునకు బదులుగ వానియడుంగుల్బం గుచ్చుకొని కదలనీయక వానిందుడకుదోడే

ళ్ళకప్పగించు పెద్దతుమ్మముళ్ళనిండి శుష్కవిస్తీర్ణతంగలిగిన మెరకలును నడిమిదూరముగనప్పడనీక పిన్నపెద్దతరగతిగా బార్లుదీర్చి వానకుంజాడలు వడుకొండతుదిలోయలబెన్రోదల నరకోసుపోడవునంబడి చుక్కలకుబుగ్గ లుపొడుచుసట్లు ముత్తెపు తుంపుర్లం జిమ్ముచు సహజ కవితాగానంబు లకరణి యథేచ్ఛందుమ్రిళ్ళి పారుతీయనివెండినీటిధారలు మెట్టులుగదిగినిల్చు కల్వదామరకొలంకులచుట్టుచల్వకుంబండి యొరుగుపనసయనంటులకు నడుమ నందందనలరు మొగలిసంపగిపూదావులకుబ్బుగిరినాగులు సగముమ్రింగి నమేకల మిగిలిన సగము తెంచుకొని యేగుబెబ్బులుల న్వల్ప్యావశిష్టంబుగ జించి తిను రేచులం గరచిచంపుచీమలం దిగమ్రింగు నెల్గుబంటులందెగ గాల్చుమిణుంగురుల విదల్చుకార్చిచ్చు నెరపుసడవులుందాటి——నల్గడల సిపాయిజాగిలంబులు కావలియైరాగ మెడయందుచిరుకంచు మువ్వగంటలు ఘణఘణమనిమ్రోయ జిరుతేసెగవ్వలనగిషి చేయబడిన పలురంగుల కుచ్చులగంతచే సింగారింపబడి యిత్తడిమలామగలబల్సాదికొమ్ములగట్టంబడిన నెమలికుంచెలందంబుజూప రాచఠీవింభార మెరుగక యేగుబసయెద్దు వెంబడింబలుదినుసుల బరువుటంకెంబులతో లక్షలకొలదిగ గోలాహలంబుగ నడుచుగోనెయెద్దుల నదల్చుచు బెళ్ళురేగు పెంధూళిన్మ్రాయు నారచీరెలు మెడలంగులివింద పేరులుగాల్సేతులు మడుగులకొలదిగ గంచుతొడువులుమరియు వింతమోటసింగారంబున నొప్పారుబిత్తరుల క్రొవ్వాడిచూపులకొయ్యారంబుగ వింధ్యాచలు గండ్రిగొడ్డళ్లుంబట్టికొను బిడారువాండ్రి వెల్లగుడారంబులకు జలువనీడలొసంగుచు నామడల మేరవిస్తరించి యూడలుదించుమర్రిచెట్టుల వేరులకు నీళ్ళందించు పేరొడ్డులనొమ్మరతెత్తి మోకాల్బడి కాపులయదల్పులూతగా బరువుబండ్లకెలాగు నెనుపోతుల డెక్కలం దెమల నీయని మెత్తనియెర్రియెండు వండుబగ్గుండకు నిడుగబుక్క నెరిపినట్లు వెల్లఫరషుచేసిన కైవడింగాలిచే సాఫుచేయబడిన పొడియిసుకపరపుల కవ్వలనునుపై చెమ్మగలిగి స్పష్టంబుగ బాములుం బిట్టలు నడుచుజాడలగుపర్చుతడిదిబ్బలకు వెన్క జీరుము త్తెములపగిది నల్లబూసల తెరంగున వెండియుం భెక్కు రంగులుగ నిసుకనగుపర్చుచు నద్దంబుమాడ్కి దనలోనిపిత్త పరిగెలన్మింటనల్లాడులకుముకిపిట్టల బెర్లిం

చుచు వయసుమళ్ళిన మనసుమాడ్కి దుప్పిల్లైరుగకపప్పిసన్నంబై యుబ్బు మాని సన్నవడి మెల్లగభారు నొకయేటికవ్వలి యొడ్డుచేరినంత.

సీ. ఆకైననల్లాడ నీకదిగ్బంధనముగ గాలిచెమ్మటంబొదవెనుకక్క
మిన్నంటిచల్వకై మెలపుతోడుత గిద్దచాలుగనిరు ప్రక్కజాచెరెక్క
ముంగాళ్ళతోజెట్టు మొదటగాత్రత్రవ్వికుదురుగబడుకొనెగుంటనక్క
యొండమావులగాంచు చెంతయుదప్పితో వాడిపరువువెట్టెలేడిబక్క

గీ. యొడళులుడికెత్తి తుమ్మెదలుడిగెసద్దు
రగులుకొనుననగ్గికిం గనరాదుహద్దు
అడవిపందికి బురదనీరయ్యెముద్దు
వెలసెబనిరద్దు నిడువేసవినడుపొద్దు.

గీ॥ అంతలక్ష్మణుతోసీత నచ్చటముని
పల్లెకుంగూతమేరను బండినిల్పి
స్వాదుఫలహార మొనరించి సేదదేరి
ప్రేమమీరగ నిట్లనె రాముదలచి.

నవనీత—త్రిపుట.

ప॥ గా మా పా ధ ప మా ప మ గ రీ-స రి స నీ సరిగామాపామా॥గా॥
అన్నాలక్ష్మణనాదుకుడికి-న్నదరజొచ్చెనదేమోకాని ॥య॥

అ॥ పా ధ ని సా రి స ని స ని ధ ప మ గ-మ ప ధ నీ స ని ధా మ ప మా ॥గా॥
తెన్నునగూడనపశకునములయి-దిగులుపర్చెనునాదుమదినో॥అ॥

మి॥ సా ని ధ ప మ గా రి సా రి నీ-సా రీ గ రి స నీ రి నీ స ని॥
సన్నుతగుణశాలివైనవనీ-యన్నన్విడిచియిట్లువచ్చితి॥

గా మ ప మా ని రీ స గా రి స:-ని ద పా మ ప దా ని స రి స నీ॥
వెన్నెలమాని చీకట్టింబడి-వెతజెందుచకోరము వలెనో॥య॥

1. ద ప మ గా మా ప ధా ని స రి స-నీ స రీ స ని ధ ప మా గ రీ।
అరయగానాడబుద్ధిమిగుల-నల్పమైనది గద కానిచో
స రి ని గా మ ప దా ని స ని ధా-ప మా ప ధ నీ సా ని ధా పా
వరుని బాసియరణ్యమునసం-చరింపగ నే గోరనేలా॥
ధ ని స రి సా నీ ధ ప మా ప ధ-మ ప మా గ రి సా రి నీ స గా
సరిసరిచాపల్యము స్త్రీలకు-సహజంబనుమాట నిక్క-మా॥
మ పా ధ పా ద ని స ని ధ ప మ ధ-పా మా గ మ గా రీ స రీ ని॥గా॥
భరింపజాల విరహము మరల-బ్రాణేశునితో నన్ను గూర్పు ॥మ॥

గీ. అడవిమునికాంతలం జూచు నాసవదిలె
నెండబడలిక వాయ నిద్రింతుకొంత
యింటికిన్మళ్ళిపోదు మంచింతికన్ను
మూయగని లక్ష్మణుడు తలపోసెనిట్లు.

కోసలము-రూపకము.

ప॥ స ని ధ రీ స రి స ని ధ పా-మా ప మా గ మా ప ధా ని।
అకట యీమెకు గఠినరా-మాజ్ఞ నెట్లు తెల్పువాడ

అ॥ రి స నీ రీ స నీ ధ ప మ-పా ద ని స ని రీ సా ని॥ స॥
నికనాఘోరవార్త-విని-యెట్లు బ్రతుకు నీసాధ్వి॥ య॥

చి॥ స ని ద పా మ గా రీ స ని-స రి గ మ పా ద నీ స రీ
సకలమైనకష్టంబులు-జగమున గల్లనిందెలుగ
స ని స రి సా నీ ధ నీ ధ-ప మ పా దా ని స నీ రి ని॥ స॥
అకుటిల సత్యస్వభావు-లకె కల్పించును మర్యాద॥ య॥

క. రాము కఠినాజ్ఞ దెల్పగ। భామినిపరిపూర్ణగర్భవతి యేమగునో
నాముంగటమూర్ఛబడి।యీమగువగొన్న దురవస్థ నేనెటుగందున్.

గీ. గానరామాజ్ఞ పత్రింబుపై నివ్రాసి
యీపె చెంగటనుంచి నేనేగవలయు
నిదియె సమయంబటంచు సారథినిగూడి
సన్నసన్నగ సౌమిత్రి సాగెనంత.

సీ. ఉడుకెత్తి పాదులన్మడిగిన సీడలు చల్లగ దూర్పున సాగుచుండె
వడదాకి తొర్రలనడగినపిట్టలు ముదమ్మున బైటను మ్రోగుచుండె
కడు నెండవేడిమిన్గ్రాగినగాడ్పుపోయిగ మంచుకొండకై యేగుచుండె
కొండనుదిగి మేతకొరకు బెబ్బులు లుమ్మిరిగబల్లముల జెలరేగుచుండె

గీ. పాములకు బుట్టలోనుండి పడగ హెచ్చె
మడువు నెడబాసి యేనుంగు లడవిజొచ్చె
ప్రొద్దు పడమటకు న్వ్రాలి ముద్దువచ్చె
నెగడి జానకి వాలుకన్నుగవవిచ్చె.

గీ. అపుడు నిదురలేచి యాసీత సౌమిత్రి
రథముతోడ గానరాకయుంట
నద్భుతంబు భయము ననుమానముం దిగుల్
మించి యచట దల్లడించెనిట్లు.

కుంతలవరాళి-మిశ్రగతి.

ప॥ స మ పా ధ ని ధా స-న్ని ధ ప మా ద మా-స ని ధ ని ధా సా
మ సా నీ దా ప మ॥స॥

కలయో నిజమో ల-క్ష్మణుడు లేక యి-ట్టులడవిలో నుంటిగానే
నొంటిగ॥ స॥

అ॥ మ ప ద ని దా స నీ-ద ప మ స మ పా ధ ని-ధ స మ స ని ధ ప
మా ప ధ నీ ద సా ని ద॥స॥

పిలచినరాక ము-ద్దులమరదియేమయ్యె - దలపగ నరద మె-వ్వాల
మాయమయ్యెనో॥ క॥

ఖి॥ ప మ స మా పా ద నీ ధ స నీ-దా షా మ పా ధ నీ దా సా

తెలియరాదిందు కేకతమో-దిక్కెవ్వరింక నాకయ్యో

మ ప ద ని ద సా ని ధ పా ధ మా-స మ సా మ పా మ దా మ
సా మ॥స॥

మువిధి వింతగ వ్రాసెనాత-లవ్రాత రామరామరామ॥క॥

శా॥ అన్నా లక్ష్మణ బుద్ధిశాలివిగదా యయ్యో యరణ్యంబులో
నన్నిట్లొంటిగనుంచి పోవదగునా న౯ దల్లిగాజూచె దీ
వెన్నండైన నకల్మషాత్ముడవు తండ్రీ రమ్ము నన్వేగ నీ
యన్నం జేర్చుము పల్కవేమయితివయ్యా వీర రామానుజా.

గీ. అనుచు బలుమారు సీత లక్ష్మణుని బిలిచి
యుత్తరము లేక వేడినిట్టూర్పుపుచ్చి
ధరణి నొక పత్త్రముం జూచి దానిజదివి
కఠినరామాజ్ఞకు న్మూర్ఛగాంచె మరల.

సీ. ఎల్లపిల్లలుగూళ్ల కెక్కగ గుడ్లగూబలు ఋషిపత్నులుం బయటుడాసె
వైదేహిదురవస్థ పరికింపలేనట్లు ఖిన్నుడై సూర్యుండు కన్నుమూసె
పసపుగుంకుమము నాకసమునసంజయ న్పేరాసపెద్దమ యారబోసె
అంచెలుగా నక్కలరచుచు దెసలందు ధరణిజకష్టంబు నెరుకజేసె

చీకటిముసుంగున౯ భూమిచింతబండె
చుక్కలున్సీతకై మింట బొక్కుచుండె
బొదలిదవుదివ్వెలుగ గొండపొల్లుమండె
జనకజకు నప్పు డష్టమశనియు నిండె.

క. జానకియు మూర్ఛ దేరిన। పై నెంతయు వెర్రియెత్తి భయముదొరగి య
క్కాననమున దుర్భర శో।కానలదందహ్యమానయై యిట్లేడ్చెన్.

భవాని - రూపకము.

ప॥ స గ-రి స నీ గ రి ని దా మా-నీ-ధా ని స రి గ ని ॥స॥ మ గ రి ని రి
ఎంత-పనిజేసితివి రామా-నీ-వింతకఠినుడవని యెఱుగ ॥నెం॥

అ॥ దా ని సా రి సా ని ధా ని ధ-మా గ మ ధ ని సా గ రీ ని ॥స॥
సంతతంబు నిన్నె నమ్మిన- సాధ్వినడవి కప్పగించి॥యెం॥

1. నీ స రీ గ మా గరీ స-ని ధ ని సా ని ధా ని ధా
నీచులాడుకొన్న నేమి - నిజము నీ వెఱుంగవా
గా రి గ రి స నీ ధ మ ని ధ-మ ధ ని సా రి సీ స గా రి॥ స॥
నాచరితపవిత్రమని యె-నలుగు సాక్ష్యమివ్వలేవ ॥యెం॥

సీ. అపవాదమూడ్చి రాజ్యంబున నీతినిల్పుటకు నన్విడనాడె భూమిభర్త
గాన ప్రాణేశుపై నేరములేదు కలవార్త దెల్పక కన్నొరంగి
యడవిలోనునుడించి యరిగిన సౌమిత్రి తప్పిది రామాజ్ఞ జెప్పినంత
నిండుగర్భిణినగు నేబడు దురవస్థ బరికింప లేకిట్లు పత్రమందు
వ్రాసిపోయిన లక్ష్మణువలన గీడు
నాకు వొచదుగాని యెన్నంగదుష్ట
రావణాసురు చేత గొంపోవబడిన
నాడె చావక బ్రతుకుట నాదితప్పు.

హిందోళము - చతురశ్రగతి.

ప॥ సీ దా మా ధ ని సా మా గా-మా దా నీ స మ గా మ ద ని స॥ సీ॥
రమ్మా మృత్యువవే సం జే-కొమ్మా చచ్చి సుఖింతునిపుడు

అ॥ స మ్మ గా మ దా ని స మా గ మ ద ని-సా ని దా నీ ద మా గ సా మ
గ మ ॥సీ॥
నమ్ముకొన్న రాముడు నన్విడచెను-నాకునీకన్న మిత్రులెవ్వరిక॥ ర॥

1. ద ని సా ని ద సీ దా మా-గా స మా గ మా దా ని స నీ ద మ
తినుడో పులులారా నే-దీనురాల మీ యాకలిదీరగ

స మ గ మ దా ని సా ని ధ మ గా స మ-గా మా ద నీ స మా
గా స మ గా
ఇనకులదీపమైన రఘురాముని- కిల్లాలనయ్యునిందంబడియూ
మ ద ని స మా గ స ని ధ ని స ని దా మ- గ స మ గా ధ మా
ని ధా స మ గ స మ॥ ధీ॥
వనముననొంటివిడువబడితినింక-బ్రతుకనొల్ల మీకుబుణ్యామగునను॥ది॥

గీ. ఇటులవిలపింప జెంగటి యేటిలోన
సందెవార్చెడి వాల్మీకి చప్పున జని
యెంతయుం దయతోడ నా యింతిని గని
భయపడకుమని యిట్లనె నయముతోడ.

ప్రతాపవరాళి - ఖండగతి.

ప॥ సా రి మా ప స ధా ప-మ గ రి సా రి మ గా రి ॥సా॥
అమ్మనీవిటులేల - నడవి నొంటిగనుంటి ॥వ॥
అ॥ సా ధా ప మ ప సా ధ-రీ మ గ రి పా మ గ రి ॥సా॥
ఇమ్మాడ్కి విలపింప - నేమికతమో తెలుపు ॥మ॥
మి॥ రీ మ ప సా ధా పా-మ గ రీ సా రీ మ ప
నమ్మము నీకింకన్ - నళినాక్షి మేలగు
మా గా రి స రి మ ప రి - స ధ పా మా గా రి ॥సా॥
జుమ్మా భయపడకుము - చూడునేవాల్మీకి ॥న॥

క. అనిపల్కి ధృతిందెల్పిన । మునివరునింజూచి కేలుమోడ్చిమహాశో
కనినదమున రాల్గరుగన్ । జనకజయిట్లనియె నపుడు సవినయఫణితిన్.

కమలామనోహరి - ఖండగతి.

ప॥ గా మ పా ని స ని ధా పా-మా-గా స గ మ పా మ పా ని ॥గా॥
ఏమిచెప్పుదును తండ్రి - నా-నోము ఫలమింతసుండి ॥యే॥

అ॥ సా ని దా పా మ గ స-గ మ ప నీ స ని ధ పా
రాముని ల్లాల దశ-రథునికోడలనునే
మా గా స గ మ ప మ గ-సా ని సా గ మ పా ని ॥గా॥
సామంతుడగు జనక - చక్రవర్తికిబుత్రి ॥నే॥

చి॥ సా నీ ధ ప మా గ స-గా మ ప నీ స ని ధా పా మ గ మా పా
ని ద పా నీ స ని ధ ప మ గ స ॥గా॥
ఆమూర్ఖుడు రావణు - డంటినమాత్రిననే । పామరనిందంబడి -
పాత్రిణేశుడిచటవిడిచె ॥నే॥

1. పా మ గా మా గ సా-గా మ ప ని సా ని ధ ప
సీతనాపేరుసం-పూతనని సాధ్వివని
మా గ సా గ మ పా మ-పా ని స ని ధా ప మ గ
వీతిహోత్రుడుపల్కు-రీతిమునుదావినియు
సా గా మ ప నీ ధా-ప మ గ మ గా సా గా । మా పా నీ స ని
ధ ప-నీ ధా ప మా గా స ॥గా॥
ఈతీరుసనాథుం-డిచటికిబోదోలే । నీతో జెల్పుకొనెద- నేనిండుచూ
లాల ॥నే॥

గీ. అగ్నిసాక్షిగనేసాధ్వినౌటగనియు
నింతకాలము ననునాథుడేలికొనియు
నిందదైసైరింపలేక నన్విడిచెగాన
జచ్చిబ్రతికెదనీవునీజాడబొమ్ము.

ఘూలవరాళి - రూపకము.

ప॥ ఎందుకీయాడజన్మ - మెత్తితినయ్యో ॥యెం॥

అ॥ మందభాగ్యురాల రాము - మన్ననమెటునిల్చునా ॥కెం॥

చి॥ కందర్పకోటిసుందరు-డుంద్రిజగదేకవీరుడు
సందిటగొనినాధుడున-న్నుందుడకడవిపాల్సేసె ॥నెం॥

1. ఇందుకా ననుగంటివోమ - హా దేవినాతల్లి
యిందుకానను బెంచితో మిధిలేశా నాతండ్రి
యిందుకహరువిల్లువిరచి - యేలమినన్ను బెండ్లియాడి
యిందుకనాయిడుమలెడపి - యేలితివిన్నాళ్ళు రామ ॥యిం॥

క. పొరిబొరినేడ్చుచునేలన్ । బొరలుచుగర్భవతియగుటనోగలుచునెగ యూపిరి దీయుసీతమేనుని।మరిదప్పిన్నేడ దేర్చి మౌని యిటులనెన్ ॥

గౌడమల్లారు - త్ర్యస్రగతి.

ప॥ సా రి మా ప ధా స నీ ధ - మా గ రీ సా రి స ని ధ ॥సా॥
అమ్మతండ్రివంటివాడ - రమ్మనాయింటికిపుడు ॥స॥

అ॥ మా ప ధ స రి మా గా రి స - నీ ధ మ గ రి మా గ రీ ॥సా॥
సమ్మదమున నీనాధుని - సమ్ముఖమున జేతుర్ నని ॥న్న॥

మి॥ రీ మ ప ధ మ పా ధ సా ని - ధా రి మా గ రీ స నీ ధ
నమ్మమటుల జేయకున్న - నన్ను మాను కేరబిల్వ
సా రీ మ ప ధా మ గా రి స ని ధ మా ప స సా ని ధ రి॥సా॥
కొమ్మా విను జెప్ప నీకు-కొడుకులిద్దరు పుట్టగల ॥ర॥

1. ధ స రి మా గ రీ మ పా ద - సా ని ధ మా ప ధ మా గా
జనకపుత్రివైననేమి - సత్యపరాక్రముడౌరా
రి స రి మా గ రీ స నీ ద - సా ని ధా మ ప ధ సా ని ధ॥
మునికిభార్యవైననేమి-ప్రారబ్ధకర్మమెట్టుదప్పును
ని ధ మా మా గ రి సా రి మ-పా ధా సా రి మ గా రీ
జనుమా మా మునిపల్లెకు-సందేహింపగనేలా
స ని ధ రీ స నీ ధ మా ప-ధ మ గ రి సా ని ధ సా ని ద ॥సా॥
వినుము నీదుభర్త నిను-బిలుచు నుపాయము పన్నెద॥ స॥

గీ. ఇటులబుజ్జగించి ఋషిపల్లెయందాపె । గోరినట్లు మారుపేరు బెట్టి
స్వీయ గృహమునందుసీతనుగాపాడు।డనుచుమౌనిసతులకప్పగించె.

ద్వి॥ అంతట ఖేద మోదాశ్చర్యములను
కాంతలు గుంపులు గట్టి ధైర్యంబు

2. జానకికిం జెప్పి సదుపాయముగను
స్నానభోజన పరిచర్యలుసలిపి

3. అక్కరో చెల్లెలా యనుచువావులను
మక్కువతో బన్ని మన్నించిపిలిచి

4. మచ్చికగావించి మంచిసామ్యములు
ముచ్చటలంజెప్పి మొనసి నవ్వించి

5. నెమ్మదిమరపించి నేరుపుతోడ
గమ్మని పూలపక్కను నిద్రపుచ్చి

6. వెంటవెంటనె లేచి వేళలుజూచి
కంటికి రెప్పట్లు గాచుచునుండ.

సీ. ఎప్పటికిం దొల్కరించునోయని వానకోయిలతీయనికూత వేసె
చీకటివలెనింక సీతకు నపవాదవీడునంచుం మలికోడిగూసె
వగసగాజుక్కలు మరిచందురుండుదివ్వెలుగల్వలుం దమ వెలుగుబాసె
పై దేహిహాయిగ బ్రసవించుశకునమ్ము కొమ్మకెగరికాకిగుతుంజేసె
విచ్చుతమ్ముల దుమ్మెదల్వేడ్క మ్రోసె
దుర్ళ్ళిజక్కవకవలు కౌగిళ్ళడాసె
తెమ్మెరల్చల్లకపర్రింబు దెసలరాసె
ప్రొద్దుజేగురురంగు తూర్పునకుబూసె.

క. జానకియు గర్భవేదనతో నంతట లేచి మిగుల దొట్రిల్లెడు న
మ్మానిసతులదాపున నెంతో నొప్పులుబడుచునిట్లు తొట్రిలుచుండెన్.

నాగస్వరాళి - త్రిశ్రగతి.

ప॥ గా మ పా ధ సా ధ ప మా-గా మ పా ధ మా॥గా॥
తాళలేను నొప్పులకో - తల్లులారనే॥ దా॥

అ॥ పా మ ప ధ స ధా ప మా గ-స గ మ పా ద సా।
నేలబ్రతికినాను నాథు-నెడసి యిట్టులక।

ఉపపల్లవి॥ దా పా మ గా స గ మ-పా ధా స ధా
పాలించరా చలము-చాలించురా।

సా గా మ పా మా గ - మా గా స మా॥ గా॥
ప్రాణేశ రామా మొ-రాలించురా॥ తా॥

1. సా గా మా ప ధ స ధా ప-మా గసా గా మ పా।
పుట్టిల్లత్తయిలుబాసియిట్టు లేనుంటినా।
దా ప మ పా ధా సా ధ ప-మా గ సా గ మా ప ధా।
నిట్టడవిన్నిల్పాడగ-నేనునోచుకొంటినా।
సా దా పా మ గ సా-గా ధ స గా మా-పా మ పా ధ సా ధ ప
మ గ-సా గ మ పా మా।
కట్టా రామానంజే-పట్టురరామా కట్టుకొన్న దానివిడువకర్జమ రామా॥

సీ॰ అబ్బబ్బయీనొప్పులధికమాచున్నవి యింకెట్టులోర్తు నోయింతులార
ఆడపుట్టుకకన్న నడవిలో చెట్టయి పుట్టుట మేలగుపొలతులార
నావార్తవదినెకు నాయత్తకమ్మకయ్యకు దెల్పి తోడితెం డతివలార
యింకనేబ్రతుకబోనిదినిశ్చయమునాథునగుపర్చుడొక్కమారమ్మలార

తండ్రిజనకుడ కావుమో తల్లిభూమి
యిప్పటికినైన నాజీవమేలపోదు
యక్కటా లక్ష్మణా యొక్కరైన బలుక
రేమి సేయుదు నోరామ రామ రామ॥

క॥ నొప్పులిటుల మిక్కిలి పడి
యప్పుడు బాలారుణోదయావసరమునఁ
గొప్ప శుభముహూర్తంబున
జప్పునఁ దీఱ్పాడె జనకజాత ముదముగాఁ.

జనరంజని—త్రిపుట.

ప॥ స రి గ మా ప ద పా ని సా ధ ప-మ రి స రీ గ మ పా మరీసరి ॥స॥
కవలుపుట్టిరి చిన్నిరాముల-కరణిముద్దులుమూటగట్టుచు॥గ॥

అ॥ ద ప మ రీ గ మ పా ధ పా ని స - రీ స ద ప మ రిగమపధాపని॥స॥
రవికులంబభివృద్ధిగానను-రాగమునమునిసతులు చూడగ॥గ॥

చ॥ ధ ప మ రి సా రి గ మా ప ధ-పా-ని స రీ గా మ రి స ద పా ని స।
పవనుడు చల్లగ మెలగ-పీ-వగబద్మంబులు వికసిల్లగ
రిగమా ప ద ప ని స ధ ప మ-స-రీ గ మ పా ధ ప సీ స రి స ధ ప నీ॥
స॥
నవనీరదశకలములన-జిరు-నవ్వున జానకిఖేదమును మరువగ॥

గీ. అప్పుడు వాల్మీకమౌని యాయర్భకులకు
జాతకర్మంబు సేయించి సంతసమున
బాలకుశలవాస్తరణ నుద్భవిలుకతన
గుశలవులనుచు బేరులకుఁ గ్రిలకిడె.

క. కేవల సత్యస్వాంతా
ధీవిపులబలార్కవిజితదితిజధ్వాంతా
భావితసీతాకాంతా
సేవకజనవనవసంత శ్రీహనుమంతా.

మాలిని॥ సకలనిగమవేదీ సాధుగానప్రమోదీ
ప్రకటిత ఋజువర్త్మా రామపాదార్పితాత్మా
ముకుళితఖలకామా భూరిలం కేశభీమా
అకుటిలజనగేహా యారవీరాంజనేయా.

గీ. అవధరింపు మయోధ్యలో నపుడు లక్ష్మ
ణాగ్రజుడు జానకీవిరహానలమున
దూలు చొంటిగనొక పూవుదోటకేగి
యెంతయుందనలోఁ జలడించె నిట్లు.

గవాంభోధి-త్రిశ్రగతి.

ప॥ సా రీ గా రీ స నీ-సా-రీ. గ మా ప మ గ రి॥ సా॥
అయ్యోజీవేశ్వరీ-యిం-తయ్యోనామనబ్రతు॥ క॥

అ॥ పా మ పా ధా ప మా-పా మా గ రీ సా సి॥ సా॥
ఎయ్యెడనుంటివో-ఏమనుకుంటివో॥ య॥

1. ప ధ ని స రి స గా రి స నీ-దా ప మ గా రీ గ మా
అరయగమనశోకము జ-న్మావధిగా జేసెనా
ప ని ధ పా ద నీ స రి గ రి-సా ని ధా పా మ గా రి॥ సా॥
పరమపావనీ మనకీటు - వ్రాసెనా కొయ్యోదయ్యోమయ్యో॥

2. సా ని సా రి గ రి సా ని-దా ప మ ప ద ని స రి గా
నిండుగర్భిణివినిన్ను-నేను విడువవలసెనా
మా ప మ్మ గ రి గా రి సా ని- స రి గ మ ప ధ ని స రి ని॥ సా॥
వెండియుమనయాసలెల్ల-బెరిగిపడటగలసెనా॥ యు॥

సీ॥ హరునిల్లువిరచి నా యురమునపూదండ నెగ్గించునపుడునున్నిగ్గుగొల్పు
పిత్రాజ్ఞనడవికై వెడలెడునా వెంట దోతెంచునపుడు సంతుష్టినిల్పు
బంగరులేడికై బ్రిమసి చనువున నక్కబుత్తెంచుతరి నింతముద్దువెల్పు
దశకంఠుడీల్గిన తరువాత నగ్నిసాక్ష్యమ్ముగ వరసతీత్వమ్ము దెల్పు

నవరసమ్ములకాపు మన్మథునితూపు
మిట్టమీాలనురేపు కొర్రింమించుదాపు.
నిర్మలవినీతికిం బ్రాపు నెనరుజేపు
నట్టి నీచూపుగన కెద యెట్టులోపు॥

ఉ॥ ఎంచగభాస్కరాన్వయము నేచెడుదుర్యశమర్క గ్రిహంబు శాం
తించగ నిన్నరణ్యమునకే బలియిచ్చితిగాని నన్ను బా
ధించెడు నీవియోగమను తెంపరి దయ్యమెుహో మృగాక్షి హా
మ్మ్రంచును నాదుప్రాణ ముపహారముబొంద కెటుల్క్షమించునే॥

కామోదరాగము-ఖండగతి.

ప॥ సా ని మ గ రీ స నీ-సా రీ గ మా ని స ని॥ సా॥
నిందెయను చీకటిక-నీ వేను జక్కవల
రీ స ని మ గ · రి స ని రి-సానిమా గ రి స నీ॥ సా॥
చందమున విరహామున-గుందుచుంటిమి సఖీ॥ నిం॥

అ॥ మా నీ మ గా మా గ-రీ-గా రి సా రీ స
ఎందాకసైరింతు-మీా ఘోరశోకంబు
